తాజా ఇంటర్న్‌షిప్‌లు

వర్క్ ఫ్రమ్ హోమ్

పర్‌సిస్ట్ వెంచర్స్‌లో..

I. వాట్సాప్ బాట్ క్రియేషన్

స్టైపెండ్: నెలకు రూ.6,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 13
అర్హతలు: ఏపీఐస్, మీన్/ మెర్న్ స్టాక్, నాచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/55e407

2. వీడియో ఎడిటింగ్/ మేకింగ్

స్టైపెండ్: నెలకు రూ.12,500
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 13
అర్హతలు: వీడియో ఎడిటింగ్ నైపుణ్యం
☛ internshala.com/i/85c540

బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్) అండ్ పార్టనర్ సక్సెస్

సంస్థ: గీక్‌క్
స్టైపెండ్: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 13
అర్హతలు: క్లయింట్ రిలేషన్‌షిప్, డిజిటల్, ఈమెయిల్, సోషల్ మీడియా మార్కెటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడంలో నైపుణ్యం
☛ internshala.com/i/9012b8

బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)

సంస్థ: టాలెంట్ మానిటర్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 13
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం
☛ internshala.com/i/a3491a

వీడియో ఎడిటింగ్

సంస్థ: వెబినైజర్ లిమిటెడ్
స్టైపెండ్: నెలకు రూ.12,000-17,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 13
అర్హతలు: అడోబ్ ప్రీమియర్ ప్రో, ఫైనల్ కట్ ప్రో నైపుణ్యాలు
☛ internshala.com/i/32a28f

టూర్ ప్లానింగ్

సంస్థ: ఇండియా ట్రోటర్
స్టైపెండ్: నెలకు రూ.12,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 13
అర్హతలు: ఇంగ్లిష్ రాయడంలో నైపుణ్యం
☛ internshala.com/i/cf289c

గ్రాఫిక్ డిజైన్

సంస్థ: గ్రాస్పర్ ఈ-లెర్నింగ్ సొల్యూషన్స్
స్టైపెండ్: రూ.2,000 (ఒకే మొత్తంగా)
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 13
అర్హతలు: అడోబ్ ఇలస్ట్రేటర్, ఫొటోషాప్, కేన్వా నైపుణ్యాలు
☛ internshala.com/i/a87b49

అక్రాస్ ద గ్లోబ్ (ఏటీజీ)

I. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ క్రియేషన్

స్టైపెండ్: నెలకు రూ.1,500-2,500
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 13
అర్హతలు: కంటెంట్ మార్కెటింగ్, కంటెంట్ రైటింగ్, ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, వీడియో ఎడిటింగ్, వీడియో మేకింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/e7a688

2. వీఎఫ్ఎక్స్ అండ్ 3డీ మోడలింగ్

స్టైపెండ్: నెలకు రూ.4,000-7,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 13
అర్హతలు: ఆటోడెస్క్ మాయా, బ్లెండర్ 3డీ, ఆన్‌రియల్ ఇంజిన్, జడ్‌బ్రష్ నైపుణ్యాలు
☛ internshala.com/i/ec3394

కంటెంట్ రైటింగ్

సంస్థ: టెక్‌పూప్
స్టైపెండ్: నెలకు రూ.3,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 13
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం
☛ internshala.com/i/214bc6

ఫియర్‌డాగ్ మ్యూజిక్‌లో..

I. రీక్యాప్ స్క్రిప్ట్ రైటింగ్

స్టైపెండ్: నెలకు రూ.8,000-12,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 13
అర్హతలు:కంటెంట్ రైటింగ్, క్రియేటివ్ రైటింగ్
☛ internshala.com/i/2d7482

2. ఎన్‌బీఏ స్క్రిప్ట్ రైటింగ్

స్టైపెండ్: నెలకు రూ.9,000-14,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 13
అర్హతలు:కంటెంట్ రైటింగ్, క్రియేటివ్ రైటింగ్
☛ internshala.com/i/e65f87

టెలి కాలింగ్

సంస్థ: డిజీ బిజినెస్ బజార్
స్టైపెండ్: నెలకు రూ.5,000-12,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 13
అర్హతలు: ఇంగ్లిష్, హిందీ, మరాఠీ మాట్లాడటం, ఎంఎస్-ఎక్సెల్, సేల్స్ నైపుణ్యాలు
☛ internshala.com/i/1fa1f5

మార్కెటింగ్

సంస్థ: ఐడియా అషర్
స్టైపెండ్: నెలకు రూ.8,000-15,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 13
అర్హతలు: డిజిటల్, ఈమెయిల్, సోషల్ మీడియా మార్కెటింగ్, ఇంగ్లిష్ నైపుణ్యం
☛ internshala.com/i/614721

యూఐ/యూఎక్స్ డిజైన్

సంస్థ: ఎస్‌పాంగిల్ కన్సల్టింగ్
స్టైపెండ్: నెలకు రూ.7,500
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 13
అర్హతలు: అడోబ్ ఇలస్ట్రేటర్ నైపుణ్యం
☛ internshala.com/i/f2ae7f

మొబైల్ యాప్ డెవలప్‌మెంట్

సంస్థ: రైడ్‌యు లాజిస్టిక్స్ యూజీ
స్టైపెండ్: నెలకు రూ.10,000-12,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 13
అర్హతలు: రియాక్ట్ నేటివ్ నైపుణ్యం
☛ internshala.com/i/2313be

స్పీచ్ థెరపీలో ఆన్‌లైన్ కోర్సులున్నాయా?

నేనో ఉపాధ్యాయుణ్ని. స్పీచ్ థెరపీ ద్వారా ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకు బోధించాలని ఉంది. కానీ అందుకు తగ్గ విద్యార్హత లేదు. స్పీచ్ థెరపీ కోర్సులను ఆన్‌లైన్‌లో అందించే సంస్థలున్నాయా?
- తేజ

■ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూనే, ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకు బోధించడానికి స్పీచ్ థెరపీ కోర్సులను నేర్చుకోవాలన్న మీ కోరిక అభినందనీయం. సాధారణంగా ఇలాంటి కోర్సులను ప్రత్యక్ష విధానంలో చదివితేనే నైపుణ్యాలు మెరుగవుతాయి. మీకు రెగ్యులర్ కోర్సులు చదవడానికి వీలు అవ్వకపోతే- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్, దిల్లీ స్టేట్ గవర్నమెంట్ పారామెడికల్ కౌన్సిల్, యుడెమిల ద్వారా ఆన్‌లైన్ కోర్సులు చేసే అవకాశం ఉంది. చాలా స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేటు విద్యాసంస్థలు, ప్రైవేటు ఈఎన్‌టీ హాస్పిటల్స్ కూడా స్పీచ్ థెరపీలో ఆన్‌లైన్ కోర్సులు అందిస్తున్నాయి. ఆ సంస్థల విశ్వసనీయత గురించి పూర్తిగా తెలుసుకొని సరైన నిర్ణయం తీసుకోండి.
– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

ప్రతి సమస్యకూ ఒక సమాధానం ఉంటుంది. ప్రతి సవాలుకూ ఓ పరిష్కారం, ప్రతి అన్వేషణకూ ఒక ముగింపు ఉంటాయి. అలాగే ఉద్యోగ సాధన అసాధ్యమేమీ కాదు. అధిరోహించలేని మేరు పర్వతమో, పరుగెత్తి అందుకోలేనంత సుదూరమో, కనుగొనలేనంత చిదంబర రహస్యమో కూడా కాదు. కేవలం దృష్టి పెట్టి.. గురిపెట్టి బాణం వదలాలంతే. సర్వశక్తులూ కేంద్రీకరించి సత్తువ చూపాలంతే!

ఇంజినీరింగ్, లైఫ్ సైన్సెస్, మేనేజ్‌మెంట్... ఇలా స్ట్రీమ్ ఏదైనా ఐటీ, కార్పొరేట్ రంగంలో కొలువు కొట్టాలంటే కేవలం 15 మెట్టెక్కితే చాలని తెలిస్తే ఆశ్చర్యపోతారు. కానీ అలవర్చుకోవలసిన నైపుణ్యాలు పదిహేనే. అలా అని ఇవన్నీ బొత్తిగా కొత్తవేమీ కాదు. కొన్ని తెలిసినవి ఉంటాయి. మరికొన్నింటిలో ఇప్పటికే ఆరితేరి ఉండవచ్చు. ఇంకొన్నింటిలో మాత్రం అస్పష్టత ఉండవచ్చు. ఏ కొద్దిపాటివో అసలు తెలిసి ఉండకపోవచ్చు. కానీ అన్నీ ఆకళింపు చేసుకొని ఈ నైపుణ్యాల్లో 'అందె వేసిన చెయ్యి' అనిపించుకోవడం అసాధ్యం మాత్రం కాదు.

క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ప్రెషర్లను ఎంపిక చేసుకునే టెక్నికల్, సాఫ్ట్ స్కిల్స్ చుట్టూనే ఈ 15 నైపుణ్యాలూ అల్లుకొని ఉంటాయి. ఆశ్చర్యకరంగా అభ్యర్థి సబ్జెక్ట్- కోర్ డొమైన్ స్కిల్స్ కాకుండా నేర్చుకోవలసినవన్నీ వ్యక్తిత్వ వికాస పాఠాలే. సంకల్పిస్తే ఎక్కడానికి అనుకూల సోపానాలే!

ఈ మెట్టెక్కితే ఆఫర్ లెటర్ చిక్కినట్టే!

జాబ్ స్కిల్స్ 2024

సొంత సబ్జెక్టులో పునాది

దీన్నే డొమైన్ నాలెడ్జ్ అంటున్నారు. అభ్యర్థి ఏ సబ్జెక్టునైతే తన అభిరుచి మేరకు ఎంచుకొని ఏళ్ల తరబడి అధ్యయనం చేశాడో- ఆ సబ్జెక్టుపై అతనికి పట్టు ఉండాలని కంపెనీలు కోరుకుంటున్నాయి. చదివిన సబ్జెక్టు నైపుణ్యాలు పుణికి పుచ్చుకున్న అభ్యర్థికి ఉద్యోగం ఇస్తే పని వాతావరణంలో ఇట్టే ఇమిడిపోయి రాణించాలని కంపెనీలు భావిస్తాయి. ఏ డొమైన్ ఆధారంగా పనిచేసే కంపెనీలు ఆ సబ్జెక్టు గ్రాడ్యుయేట్ లేదా పోస్టు గ్రాడ్యుయేట్‌ని ఎంపిక చేసేందుకు వస్తాయి కాబట్టి ఆ సబ్జెక్టులో మౌలికాంశాలు పటిష్ఠంగా ఉన్నవారినే కోరుకుంటాయి.

ఐటీ కంపెనీలకు కంప్యూటర్స్ ఫండమెంటల్స్‌లో మంచి పునాది ఉన్నవారికి ఉద్యోగమిస్తే ఉపకరిస్తారు. మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ రంగంలో సేవలందిస్తున్న కంపెనీలు మేనేజ్‌మెంట్స్ స్కిల్స్ అలవర్చుకున్న వారికోసం గాలిస్తుంటాయి. ఫార్మా, లైఫ్ సైన్సెస్ కంపెనీలు ఈ సబ్జెక్టుల్లో బలంగా ఉన్నవారినే ఎంపిక చేసుకుంటాయి. అందుకే అభ్యర్థిలో బలమైన డొమైన్ పరిజ్ఞానం ఉంటే ప్రాంగణ ఎంపికల్లో తిరుగే ఉండదు.

కమ్యూనికేషనే వజ్రాయుధం

'అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని' అన్నట్లు సబ్జెక్టులో చెడుగుడు ఆడే సామర్థ్యం ఉన్నా నోరు విప్పి చెప్పలేకపోతే ప్రయోజనం ఏమిటి? అభ్యర్థి సబ్జెక్టుకు భావ వ్యక్తీకరణ (కమ్యూనికేషన్) జత కలిస్తేనే అది శక్తిమంతమైన ఆయుధం అయ్యేది. క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో హెచ్.ఆర్. ఇంటర్వ్యూ నుంచి కంపెనీలో చేరాక ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించేటప్పుడు సహ ఉద్యోగులతో, తన హోదాకంటే పై స్థాయి ఉద్యోగులతో వ్యవహరించేటప్పుడు వారధిగా నిలిచేది కమ్యూనికేషనే. ఈ నైపుణ్యం ఎంత బలంగా ఉంటే... అంత భిన్నంగా, ప్రత్యేకంగా మిగతా వారి నుంచి అభ్యర్థిని వేరుచేసి నిలబెడుతుంది.

కంపెనీల్లో రాణింపజేసే మౌఖిక వ్యక్తీకరణతో పాటు రాతపూర్వక వ్యక్తీకరణ. ఇది శక్తిమంతమైన సాధనంగా నిలుస్తుంది. కార్పొరేట్ వర్క్ కల్చర్‌లో డిజిటల్ కమ్యూనికేషన్ అనివార్యం. ఉద్యోగి తనకు అప్పగించిన పని, తను పూర్తి చేయగలిగిన పని, తనకు పనిలో ఎదురైన సవాళ్లు, అందుకు తాను సూచిస్తున్న పరిష్కార మార్గాలు, తన తర్వాత మళ్లీ అదే తరహాలో పనిచేసేవారికి తాను అందించే సులభతర మార్గాలు పొందుపరుస్తూ మెయిల్ పంపితే... అటువంటి అభ్యర్థి కమ్యూనికేషన్ స్కిల్‌ని కంపెనీ గుర్తించకుండా ఉంటుందా? నిజానికి కంపెనీలకు కావలసింది ఇలాంటి కమ్యూనికేషన్ ఉన్నవారే.

బృంద గానం విజయద్వారం

ప్రెషర్లు కంపెనీలోకి ప్రవేశించాక ఏదో ఒక బృందంలో పనిచేయాల్సి ఉంటుంది. బృందంలో సభ్యుడిగా రాణించడమే టీమ్‌వర్క్ స్ఫూర్తికి సంకేతం. ఉద్యోగి వ్యక్తిగత నైపుణ్యాలు వర్ధిల్లాలంటే బృంద లక్ష్యాల్లో భాగస్వాములవ్వాలి. కంపెనీ ప్రతి టీమ్‌కి పనిరీత్యా ఒకటో, అంతకుమించో వివిధ లక్ష్యాలను నిర్దేశిస్తుంది. వాటిని అందుకునేందుకు బృంద సభ్యునిగా పూర్తి సామర్థ్యంతో సహకారం అందించాలి. బృంద సభ్యులపట్ల తమ ఇష్టాయిష్టాలను పక్కన పెట్టాలి. టీమ్‌లో ఎవరెంత పని చేస్తున్నారన్న తులాభారం వేస్తూ సభ్యుల పరిమితులనూ గౌరవించాలి. కంపెనీ నిర్దేశించిన బృంద లక్ష్యాన్ని ప్రతి సభ్యుడూ తన లక్ష్యంగా మార్చుకోవాలే తప్ప వ్యక్తిగత లక్ష్యాలతో పనిచేయకూడదు. ఈ విధమైన బృంద నైపుణ్యం.. తీసుకోబోయే అభ్యర్థిలో ఉందో లేదో కంపెనీ హెచ్.ఆర్. అధికారులు పరిశీలిస్తారు.

ఇట్టే ఇమిడిపోయే మనస్తత్వం

నదీ- సాగర సంగమ ప్రదేశాన్ని ఎప్పుడైనా గమనించారా? ఎక్కడెక్కడో ప్రయాణించి, కొండలు, గుట్టలు అడవులు దాటి వచ్చిన నదిని ఏ అరమరికలూ లేకుండా సాగరం స్వాగతిస్తుంది. నది నిశ్శబ్దంగా, నిర్మలంగా సాగరంలో విలీనమవుతుంది.

చేర్చుకునే అభ్యర్థులు కంపెనీకి ప్రయోజనం కలిగించే ఏ మార్పునైనా స్వాగతించేట్టుండాలే తప్ప నిరోధించేవారు కాకూడదు. కంపెనీకి ఏది మేలు చేస్తుందో పైస్థాయి యాజమాన్యం నిర్ణయిస్తే దాన్ని అనుసరించేందుకు ఉద్యోగులు సదా సిద్ధంగా ఉండాలి. సాంకేతికపరంగా వచ్చే ఏమార్పునయినా ఉద్యోగి ఆకళింపు చేసుకొని ఆహ్వానించగలగాలి. ఈ నైపుణ్యమే 'అడాప్టబిలిటీ'. ఇది లేని ఉద్యోగులు కంపెనీకి భారమవుతారు. అందుకే సెలక్షన్స్ సమయంలోనే ఈ స్కిల్ అభ్యర్థిలో ఉందా? లేదా? అన్నది గుర్తించేందుకు కంపెనీలు ప్రయత్నిస్తుంటాయి.

ఈ నైపుణ్యం అలవర్చుకోలేనంత కష్టమైనదేమీ కాదు. సాధారణంగా కొత్త మార్పును ఎందుకు నిరోధిస్తారు? ప్రస్తుతం తాము వాడుతున్న టెక్నాలజీతో సౌకర్యవంతంగా ఉన్నందున (కంఫర్ట్ జోన్) మరో కొత్తది నేర్చుకోవాలంటే మళ్లీ శ్రమపడాలన్నదే నిరోధించడానికి వెనుక ఉన్న ప్రధాన కారణం. అయితే యాజమాన్యం అమలు చేస్తున్న టెక్నాలజీని ఆపే శక్తి ఉద్యోగికి ఉందా? అంటే 'లేదు' అన్నదే సమాధానం. అలాంటప్పుడు నేర్చుకోవడం తప్ప మరో మార్గం లేదు. కాబట్టి కొత్తదాన్ని స్వాగతించి సాధనకు సిద్ధపడితే అడాప్టబిలిటీ స్కిల్ సొంతం చేసుకోవచ్చు.

నాయకత్వ పరిమళాలు



ఎల్లకాలం బృందంలో ఒకరిగా పనిచేయడమే కాదు, భవిష్యత్తులో టీమ్ లీడర్‌గా ఎదగగల సామర్థ్యం ప్రెషర్లలో ఉంటే కంపెనీలు అటువంటివారిని ఎగరేసుకుపోతాయి. బృంద లక్ష్యాలను త్వరగా ఆకళింపు చేసుకోవడం, వాటి సాధనకు వేగంగా పనిచేయడం, అవసరమైతే కాస్త ఎక్కువ సమయం పనిచేయడం, మధ్యలో ఏమైనా సమస్యలు ఎదురైతే వాటిని పరిష్కరించుకొని ముందుకు వెళ్లగలిగే చొరవ, బృందంలో తన పని తాను చేసుకుపోవడమే కాకుండా, వెనుకబడుతున్న సభ్యులను గుర్తించి వారికి చేయూత ఇవ్వడం, ప్రభావవంతమైన భావవ్యక్తీకరణ.. ఇవన్నీ ఉన్నవారిని కంపెనీలు గుర్తిస్తాయి. వారిలోని నాయకత్వ లక్షణాలు మరింత వికసించేలా ప్రోత్సహిస్తాయి. ఈ దిశగా శ్రమించిన వారికి కంపెనీలు పెద్దపెద్ద ప్రాజెక్టులు అప్పగించేందుకు వెనుకాడవు.

ఇష్టంగా.. కస్టమర్ సర్వీస్

ఏ కస్టమరూ సాధారణంగా ప్రెషర్‌కు నేరుగా కనిపించరు. అయితే 'కస్టమర్ల కారణంగానే కంపెనీలు నిలబడతాయి, ఉద్యోగాలు ఇవ్వగలుగుతా'యన్న స్పృహ తాజా అభ్యర్థులు గుర్తుంచుకోవాలి. వినియోగదారుల అవసరాలే సంస్థల లక్ష్యాలు అవుతాయన్న అవగాహనతో ఆ దిశగా శక్తిపంచన లేకుండా కృషి చేయాలి. కంపెనీ సేవలు వినియోగించుకునే కస్టమర్లను బాహ్య కస్టమర్లుగా, కంపెనీలో ఒక విభాగం, మరో విభాగం మధ్య జరిగే సేవలను వినియోగించుకునేవారిని అంతర్గత కస్టమర్లుగా పరిగణిస్తారు. ఏదైనా సరే- ఒక ఉద్యోగి సేవలు ఎవరికి ఉపయోగపడుతున్నాయో వారిని కస్టమర్‌గా భావించి వారిని నాణ్యతతో తృప్తి కలిగించేందుకు కృషి చేయగలిగితే ఆ ఉద్యోగి కస్టమర్ సర్వీస్ పట్ల అవగాహన ఉన్నట్లుగా కంపెనీలు భావిస్తాయి.

ఇప్పటివరకు కార్పొరేట్, ఐటీ ఉద్యోగ సాధనలో ఆరు మెట్లు ఎక్కాం. మరో తొమ్మిది మెట్లెక్కితే కోరుకున్న కెరియర్ ఎదురొచ్చి స్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉంటుంది.

- యస్.వి. సురేష్
సంపాదకుడు, ఉద్యోగ సోపానం

నోటిఫికేషన్స్

ఉద్యోగాలు

ఏలూరు జిల్లాలో బ్లాక్ కోఆర్డినేటర్, సోషల్ వర్కర్‌లు

ఏలూరులోని జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారత అధికారి కార్యాలయం- ఒప్పంద ప్రాతిపదికన 9 పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
ఖాళీలు: బ్లాక్ కోఆర్డినేటర్, లీగల్ కమ్ ప్రొబేషన్ ఆఫీసర్, సోషల్ వర్కర్, అవుట్‌రీచ్ వర్కర్, సోషల్ వర్కర్ కమ్ ఎర్లీ చైల్డ్ హుడ్ ఎడ్యుకేటర్, డాక్టర్, చౌకీదార్, పారా లీగల్ పర్సనల్ లాయర్.
విద్యార్హత: ఇంటర్, డిగ్రీ, ఎల్ఎల్‌బీతో పాటు పని అనుభవం.
దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తులను 'జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారత అధికారి కార్యాలయం, కలెక్టరేట్, ఏలూరు' చిరునామాకు పంపించాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 15-02-2024.
వెబ్‌సైట్: https://eluru.ap.gov.in/

వాక్-ఇన్

నిర్ట్, చెన్నైలో 32 ప్రాజెక్ట్ పోస్టులు

చెన్నైలోని ఐసీఎంఆర్- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ రిసెర్చ్ ఇన్ ట్యూబర్‌క్యులోసిస్ తాత్కాలిక ప్రాతిపదికన 27 పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
- ప్రాజెక్ట్ రిసెర్చ్ సైంటిస్ట్-II (మెడికల్): 2
- ప్రాజెక్ట్ రిసెర్చ్ సైంటిస్ట్-II (మెడికల్) (సర్వే మానిటర్): 1
- ప్రాజెక్ట్ టెక్నికల్ సపోర్ట్-II (ల్యాబొరేటరీ టెక్నీషియన్): 13
- ప్రాజెక్ట్ టెక్నికల్ సపోర్ట్-I (హెల్త్ అసిస్టెంట్): 11

అర్హత: పోస్టును అనుసరించి 10వ తరగతి, 12వ తరగతి, ఎంబీబీఎస్, సంబంధిత విభాగంలో డిప్లొమా, డిగ్రీతో పాటు పని అనుభవం.
వాక్-ఇన్ రాత పరీక్ష/ ఇంటర్వ్యూ తేదీ: 12.02.2024, 13.02.2024.
స్థలం: నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ రిసెర్చ్ ఇన్ ట్యూబర్‌క్యులోసిస్, నెం.1, మేయర్ సత్యమూర్తి రోడ్, చెట్‌పేట్, చెన్నై.
వెబ్‌సైట్: https://www.nirt.res.in/

ప్రవేశాలు

ఐఐఎం విశాఖపట్నంలో పీహెచ్‌డీ

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎంవీ)- 2024-25 విద్యాసంవత్సరానికి పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
విభాగాలు: డెసిషన్ సైన్సెస్, ఎకనామిక్స్ అండ్ సోషల్ సైన్సెస్, ఆంత్రప్రెన్యూర్‌షిప్, ఫైనాన్స్ అండ్ అకౌంటింగ్, ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్, మేనేజ్‌మెంట్ కమ్యూనికేషన్, మార్కెటింగ్, ఆర్గనైజేషనల్ బిహేవియర్ అండ్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, ప్రొడక్షన్ అండ్ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్, స్ట్రాటజీ.
అర్హత: సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ, సీఏ, ఐసీడబ్ల్యూఏ, సీఎస్.
వ్యవధి: గరిష్ఠంగా అయిదేళ్లు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 21-03-2024.
వెబ్‌సైట్: https://iimv.ac.in/programs/phd-abt-prgm

సెంట్రల్ వర్సిటీలో డిప్లొమాలు

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ వర్చువల్ లెర్నింగ్ 2024-25 విద్యా సంవత్సరానికి వివిధ డిప్లొమా ప్రోగ్రామ్‌ల్లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
డిప్లొమా వివరాలు
1. లైబ్రరీ ఆటోమేషన్ అండ్ నెట్‌వర్కింగ్
2. సైబర్ లాస్ అండ్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్
3. కమ్యూనికేటివ్ ఇంగ్లిష్
4. క్రిమినల్ జస్టిస్ అండ్ ఫోరెన్సిక్ సైన్స్
5. బిజినెస్ మేనేజ్‌మెంట్
6. ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్
7. పంచాయత్ రాజ్ గవర్నెన్స్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్
8. ఇన్ఫెక్షన్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్
9. కమ్యూనిటీ ఐ హెల్త్
10. టెలికాం టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్

అర్హత: బ్యాచిలర్స్ డిగ్రీ.
కోర్సు వ్యవధి: ఏడాది.
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.300.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 29-02-2024.
వెబ్‌సైట్: https://cdvl.uohyd.ac.in/

అర్జెంటు కాదుగా? తర్వాత చూద్దాంలే!

చదవాల్సిన పాఠాలెన్నో ఉంటాయి. వాటిని క్రమపద్ధతిలో నేర్చుకోవాలని చక్కని ప్రణాళిక కూడా వేసుకుంటారు. కానీ దాన్ని కచ్చితంగా అమలు చేయకుండా ఎప్పటికప్పుడు వాయిదాలు వేస్తూనే ఉంటారు. నిజానికి సక్రమంగా నేర్చుకోవడానికి ఉండే ప్రధానమైన ఆటంకం వాయిదా వేయడమేనని చెప్పాచ్చు.

చేయాల్సిన పనులను ఈరోజు, రేపూ అంటూ.. గడువు తేదీ వరకూ వాయిదా వేయడం.. ఆ తర్వాత చదవడానికి సమయం లేదని కంగారు పడటం.. మనలో చాలామంది చేసే పనే. దీనివల్ల చివరి నిమిషంలో విపరీతమైన ఒత్తిడికి గురయ్యే అవకాశమూ ఉంటుంది. ఇలా కాకుండా ఉండాలంటే.. అవరోధంగా మారుతున్న పరిస్థితులు, అందుకు కారణాలు ఏమిటో తెలుసుకోవాలి.

అసలు కారణం

ఒక పనిని వెంటనే ప్రారంభించడానికైనా, రోజుల తరబడి వాయిదాలు వేస్తూ వెళ్లడానికైనా ఒక కారణమంటూ ఉంటుంది. కాబట్టి ముందుగా అసలైన కారణాన్ని అన్వేషించడానికి ప్రయత్నించాలి. సాధారణంగా విపరీతమైన ఒత్తిడికి గురికావడం, లేదా సరైన ప్రేరణ లేకపోవడం వల్ల చేయాల్సిన పనులను వాయిదా వేస్తుంటారు. ఒత్తిడిని ఎంత త్వరగా అధిగమిస్తే అంత త్వరగా వాయిదాల సమస్య నుంచి బయటపడొచ్చు.

దశలవారీగా...

ఒకేసారి పెద్ద లక్ష్యాన్ని పెట్టుకుంటే.. దాన్ని సాధించడం పెద్ద సమస్యలా కనిపిస్తుంది. అలాంటప్పుడు పెద్ద లక్ష్యాన్ని చిన్నగా విభజించుకుని దాన్ని దశలవారీగా పూర్తిచేయడానికి ప్రయత్నించాలి. ఒక దశను విజయవంతంగా పూర్తిచేసిన ఆనందంలో మరోదాన్ని వెంటనే మొదలు పెట్టే వీలుంటుంది.

గడువు నిర్దేశించుకోవాలి

ఏ పనినైనా పూర్తి చేయడమనేది ప్రధానం కాదు. నిర్ణీత గడువులోగా చేశామా లేదా అనేదే ముఖ్యం. అందుకే కచ్చితమైన గడువును తప్పనిసరిగా పెట్టుకోవాలి. అలా కానప్పుడు ఈరోజు.. రేపు అంటూ వాయిదాలు వేస్తూనే ఉంటాం. అలాగే లక్ష్యాలు ఎప్పుడూ ఆలోచనలకే పరిమితం కాకూడదు. వాస్తవానికి దగ్గరగా ఉండేలా చూసుకోవాలి.

అవాంతరాలకు దూరంగా

చదవడానికి ఎవరైనా సాధారణంగా నిశ్శబ్దంగా ఉండే ప్రదేశాన్నే ఎంచుకుంటారు. అయితే ఇలాంటప్పుడు మొబైల్ ఫోన్‌ను స్విచ్ఛాఫ్ చేసుకుంటే మంచిది. నోటిఫికేషన్లు రావడం వల్ల దృష్టి వాటి మీదకు మళ్లే అవకాశం ఉంటుంది. అలాగే చదువుదామని కూర్చున్న సమయంలోనే.. సరదాగా బయటకు వెళదామని స్నేహితులు ఫోన్ చేయొచ్చు. ఫోన్‌ను సైలెంట్‌లో పెట్టుకుని మరో గదిలో ఉంచినా మంచిదే. చదవడం పూర్తయిన తర్వాత ఎవరి నుంచి ఫోన్లు, మెసేజ్‌లు వచ్చిందీ చూసుకోవచ్చు. దీంతో చేయాల్సిన పనులు వాయిదా పడే అవకాశం ఉండదు.

సమయం వృథా కాకుండా

చదవాల్సినవి చాలానే ఉన్నా.. వాటిలో వెంటనే చదవాల్సినవి కొన్ని ఉంటాయి. మరికొన్నింటిని కొన్ని రోజుల తర్వాత చదివినా ప్రమాదం ఉండకపోవచ్చు. అలాంటప్పుడు వివరంగా జాబితాను రూపొందించుకోవాలి. అలాగే టైమర్లు, ప్రొడక్టివిటీ యాప్‌లను ఉపయోగించడం వల్లా దారి తప్పకుండా ఉంటారు. సమయం వృథా కాకుండా .. అనుకున్న సమయానికే పనులను పూర్తిచేయగలుగుతారు.

చిన్న విరామం

ఏకధాటిగా కొన్ని గంటలపాటు చదవడం వల్ల క్రమంగా ఆసక్తి సన్నగిల్లుతుంది. విసిగిపోవడం వల్ల కొన్నింటిని మర్నాటికి వాయిదా వేసే అవకాశం లేకపోలేదు. అరగంటసేపు చదివిన తర్వాత చిన్న విరామం తీసుకోవచ్చు. దీనివల్ల విసుగు, అలసట దరిచేరకుండా పునరుత్తేజంతో చదవగలుగుతారు.

సరైన సమయం

విద్యార్థులందరికీ చదివే సమయం ఒకే విధంగా ఉండదు. కొందరు రాత్రంతా మేల్కొని చదవగలుగుతారుగానీ.. తెల్లవారు జామున లేచి చదవలేరు. మరికొందరు వేకువ జామునే లేవగలరుగానీ.. రాత్రి ఎక్కువ సేపు మెలకువగా ఉండలేరు. కాబట్టి ఎవరికి అనువైన సమయాన్ని వాళ్లు ఎంచుకుంటే ప్రయోజనం ఉంటుంది.

ఇలాంటి మెలకువలు పాటిస్తే వాయిదా అలవాటును నియంత్రించుకోవటం సులువు అవుతుంది!